నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జూబ్లీహిల్స్, నవంబర్ 18: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల కారణంగా మంగళవారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో నిర్ధిష్ట సమయాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాసన్ నగర్ సబ్‌స్టేషన్ ఉడ్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. బీఎన్ఆర్ హిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వర కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎల్‌వీ ప్రసాద్ సబ్‌స్టేషన్ , ఎల్‌వీ ప్రసాద్ మార్గ్ ఫీడర్‌ల పరిధి లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రోడ్ నంబర్-14 ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శంషాబాద్ మండలంలో..

శంషాబాద్ రూరల్, నవంబర్ 18 : శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలి పి వేస్తున్నట్లు పెద్దషాపూర్ ఏఈ సురేశ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తె లిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పెద్దషాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పెద్దషాపూర్, గండిగూడ, ఘాన్సీమియాగూడ, మదన్‌పల్లి, అలీకోల్‌తండా, ఆటోనగర్ గ్రామాల్లో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల తొలగింపుతో విద్యు త్ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

సన్మానం..

సికింద్రాబాద్, నవంబర్ 18: ఓయూ ఓఎస్డీగా నియామకమైన ప్రొ.జితేందర్‌కుమార్‌ను పలువురు సన్మానించి శుభాకాంక్ష లు తెలిపారు. జితేందర్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, విభాగ అధిపతిగా అనేక పరిపాలన విభాగాల్లో పనిచేశారు. ఓయూ ఓఎస్డీగా నియామకం కావడం శుభ పరిణామమని డా.కొర్ర ఈశ్వర్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా ఓయూ పరిపాలన విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు.

'మల్కారం'లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

శంషాబాద్ రూరల్, నవంబర్ 18 : మల్కారం సహకార సంఘం కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం చైర్మన్ బుర్కుంట సతీశ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు సాగుచేసిన వరి ధాన్యం అమ్ముకోవడం కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రేడ్ ఏకు క్వింటాకు రూ.2,320, గ్రేడ్ బీకు రూ.2, 300లతో పాటు 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. పట్టదారులైన రైతుల అకౌంట్లలోనే డబ్బులు జమచేస్తామని వివరించారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రభుసాగర్, మాజీ జడ్పీటీసీ తన్వీరా జు, మాజీ సర్పంచ్‌లు ఇస్తారి, మాధవి యాదగిరిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు దుర్గా సత్తయ్య, బాల్‌గౌడ్, హిరేకార్ శివాజీ, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, సీఈవో సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

మల్కారం సహకార సంఘం కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, చైర్మన్ బుర్కుంట సతీశ్, తదితరులు

మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు

మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మండలంలోని నర్కూడ మల్లెవాణి చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేపపిల్లలను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. శంషాబాద్ మండలంలో లక్షా 38వేల చేపలను చెరువుల్లో వదిలినట్లు తెలిపా రు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, పార్టీ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, శివాజీ, కృష్ణ, అశోక్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండు ఫిర్యాదులు



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్

బండ్లగూడ, నవంబర్ 18: ఫిర్యాదుల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవికుమార్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి రెండు ఫిర్యాదులు రావడంతో వాటిని సంబంధిత ఇంజినీరింగ్ విభాగానికి అందజేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా తమను కలిసి వివరించాలని సూచించారు.

కుస్తీ పోటీల టైటిల్ విజేత సుస్మిత్ పైల్వాన్

కుస్తీ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 18: అత్తాపూర్ డివిజన్, రాంబాగ్ మైదానంలో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కుస్తీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలు కుస్తీ పోటీల కమిటీ చైర్మన్ నారగూడెం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొరిగే రాజు పైల్వాన్‌ల అధ్యక్షతన జరిగాయి. 6వ కుస్తీ పోటీల్లో టైటిల్‌ను సుస్మిత్ పైల్వాన్ కైవసం చేసుకున్నారు. రెండవ విజేతగా సాకేత్ పైల్వాన్, మూడవ స్థానంలో మహేందర్‌లు నిలిచారు. బాలకేసరి విజేతగా సాయిదర్శన్ యా దవ్ నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అధ్యక్షుడు యాదయ్యయాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయ్ రౌత్, గురు, సంతోశ్, అభిమన్యు, మేడం మధుసూదన్, మల్లేశ్ యాదవ్, నల్లింగ్ రమేశ్, ఎస్.జయానంద్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొలన్ జైపాల్‌రెడ్డి, సత్యం, అత్తాపూర్ సీఐ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మణికొండ రెడ్డి ఫౌండేషన్‌కు ఐదు లక్షల చేయూత

మణికొండ రెడ్డి ఫౌండేషన్‌కు ఐదు లక్షల చేయూత అందిస్తున్న కాంటినెంటల్ దవాఖాన చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి

మణికొండ, నవంబర్ 18: ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలని కాంటినెంటల్ దవాఖాన చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి అన్నారు. మణికొండరెడ్డి ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయల చేయూ తను అందజేశారు. ఈ విరాళాన్ని మణికొండ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా వెనకబడిన కుటుంబాల్లోని ఉత్తమ విద్యార్థుల చదువుకు ఉపయోగించాలని సూచించారు. అంతేకాకుండా ఫౌండేషన్ గుర్తించిన విద్యార్థులకు స్కూల్ పుస్తకాలు, దుస్తులు, స్కూల్ బ్యాగులు నిమిత్తం ఇంకా విరాళాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కూచికుల్ల నరేందర్‌రెడ్డి, ప్ర ధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రా మసుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సుభాష్ చంద్రారెడ్డి, కృపాకర్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌సీఆర్‌పీ సొసైటీ అధ్యక్షుడిగా చెన్నేశ్వర్

ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఖైరతాబాద్ నియోజవకర్గ అధ్యక్షుడిగా బాపన్‌పల్లి చెన్నేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు నగర అధ్యక్షుడు చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. తనకు ఇచ్చిన అవకాశం ద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటానని చెన్నేశ్వర్ తెలిపారు.

– ఖైరతాబాద్, నవంబర్ 18

ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

దుర్గానగర్‌లో అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 18: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేపడుతున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దుర్గానగర్, లక్ష్మీగూడ, బృందావన్ కాలనీల్లో అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. నూతన సీసీ రోడ్డు, నూతన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా బస్తీల ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జనార్దన్, ఏఈ నర్సింహా మూర్తి, మేనేజర్ రేణుక, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జియా వినయ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలు

హిమాయత్‌నగర్, నవంబర్18: చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ ఖాదర్ వలీ, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ చీఫ్ ప్యాట్రన్ మణికొండ వేదకుమార్ అన్నారు. 'పురాతన ధాన్యం, చిరు ధాన్యాల పున:రాగమనం' అనే అంశంపై సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. చిరు ధాన్యాల్లో పిండి పదార్థంతో పాటు ప్రోటీన్లు, పీచు పదార్థం, ఇనుము, క్యాల్షియం, జింకు వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయని, కొర్రలు, ఊదలు, సామలు, అరికలు, సజ్జలు, రాగులు, వరిగలు, వరి, గోధుమలను వినియోగించుకోవడంతో ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం కల్గుతుందన్నారు. అనంతరం డాక్టర్ సముద్రాల మారయ్య మణెమ్మ సేవా ట్రస్ట్ ప్రతినిధి ఎస్.ధనుంజయ ముద్రించిన 'సిరి జీవన విధానం, శాస్త్రీయం-కళాత్మకం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన, కరస్పాండెంట్ ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్స్ రేఖరావు, ఫాతిమా ఖాజిమ్, తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో జరిగిన సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఛాంపియన్స్..

అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో రెండు స్వర్ణ పతకాలను భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు సాధించారు. మణికొండ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అశ్రిత కొంకిమల్ల 7వ తరగతి, అశ్వత్ కొంకిమల్ల 8వ తరగతి చదువుతున్నారు. ఆదివారం మహారాష్ట్రలోని పూణే బాల్యవాడి శివ ఛత్రపతి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో అశ్రిత, అశ్వత్‌లు పోటీపడి స్వర్ణపతాకాన్ని సాధించారు. అయితే.. ఈ ఇద్దరూ సొంత సోదరి,సోదరులు కావడం విశేషం.

– మణికొండ, నవంబర్ 18

విద్యార్థుల వినికిడి సమస్యల పరిష్కారానికి కృషి

విద్యార్థులకు ఈఎన్‌టీ పరీక్షలు చేస్తున్న వైద్య నిపుణులు

జూబ్లీహిల్స్, నవంబర్ 18 : విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా దృష్టి, వినికిడి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సికింద్రాబాద్ జీపీఎస్, బాలమ్రాయి.. జీబీహెచ్ఎస్, నల్లగుట్ట బాలమ్రాయిలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో 'మా ఈఎన్‌టీ హాస్పటల్' సహకారంతో విద్యార్థులకు ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది విద్యార్థులకు స్క్రీనింగ్‌లు నిర్వహించి అవసరమైన వారికి ఆడియోమెట్రీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ రొటేరియన్లు, దవాఖాన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ప్రజల జీవనోపాధిని రక్షించాలి

26న జరిగే నిరసనను జయంప్రదం చేయాలి

చిక్కడపల్లి, నవంబర్ 18: రైతు, కార్మిక, ప్రజల జీవనోపాధిని రక్షించాలని, ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ 26న నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పశ్య పద్మ, టి.సాగర్, వేములపల్లి వెంకటరమణ, భూపాల్ మాట్లాడారు. కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల అర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీంతో త్రీవంగా నష్టపోతున్నారని తెలిపారు. అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధరలను ప్రకటిచాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్ద చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుసూఫ్, నాగన్నగౌడ్, ఎస్ ఎల్ పద్మ, శివబాబు, మూడ్ శోభన్‌నాయక్, హేమంత్‌రావు, కచ్చెల రంగారెడ్డి, విస్సా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు

బేగంపేట్, నవంబర్ 18: ట్రాఫిక్ నిబంధనలపై చాలా మంది వాహనదారులకు అవగాహన లేకపోడవం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్ అన్నారు. సోమవారం బేగంపేట్ ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో 250 మంది ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కల్పించారు. ఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ శంకర్రాజ్ నేత్వత్వంలో జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ వి.రాంచందర్, బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని సూచించారు. నగరంలో ప్రతి సిటిజన్ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. అలా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు 90 శాతం నివారించవచ్చునని చెప్పారు. ఆటో డ్రైవర్స్, ఆర్టీసీ బస్సు డ్రైవర్స్ కూడా నిబంధనలు పాటించడం లేదని వారు కూడా ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీటీఐ సెంటర్ సిబ్బంది కృష్ణ, హీరో మోటార్స్ కార్స్ సిబ్బంది సాదిక్, సాగర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై గీతం ఆవిష్కరణ

అబిడ్స్, నవంబర్ 18 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌కు చెందిన ఉపాధ్యాయుడు రుద్రంగి రమేశ్ మేరు కులగణనపై రూపొందించిన పాటల సీడీని మంత్రి సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను భవిష్యత్‌లో దేశంమొత్తం రోల్ మోడల్‌గా తీసుకుంటుందన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

జూబ్లీహిల్స్, నవంబర్ 18 : సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 20తో సర్వే ముగించాల్సి ఉండటంతో సర్వే బృందా లు ఇంటింటికీ వెళ్ళి వివరాలు సేకరిస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని 5 వార్డుల్లో 690 ఎన్యూమరేషన్ బ్లాక్‌ల్లో సర్వే వేగవంతం చేస్తున్నారు. జోనల్ కమిషనర్ నేతృత్వంలో జోనల్ నోడల్ ఆఫీసర్, సర్కిల్ నోడల్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో సుమారు 800 మంది సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారు.

ఆలస్యం కానున్న సర్వే..

సమగ్ర కుటుంబ సర్వే రెండు విడతలుగా చేపట్టడంతో కొంత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకసారి స్టిక్కరింగ్, మరోసారి వివరాల సేకరణ చేపట్టడంతో కాలయాపన జరిగింది. దీంతో ఒక్కో ఎన్యూమరేటర్ 150 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా నిర్ధేశిత లక్ష్యం చేరుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో సర్వే మరికొన్ని రోజులు కొనసాగనుంది.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో..

బండ్లగూడ , నవంబర్ 18 : తప్పులు లేకుండా ఇంటింటి సర్వే చేపట్టాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన.. కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంకి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం తో పాటు వారికి సర్వేపై తగు సూచనలు చేశారు.

శంషాబాద్ మండలం, పెద్దతూప్ర గ్రామంలో..

శంషాబాద్ రూరల్, నవంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే శంషాబాద్ మండలంలో కొనసాగుతున్నది. సోమవారం శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని సూచించారు.

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో సర్వే చేస్తున్న సిబ్బంది

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామంలో ..

సెల్‌ఫోన్ స్నాచింగ్

బంజారాహిల్స్, నవంబర్ 18: రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి చేతిలోనుంచి మొబైల్ ఫోన్ లాక్కెళ్లారు. ఈ ఘటన బంజా రాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.5, దేవరకొండ బస్తీలో నివాసం ఉంటున్న రమేశ్ .. ఆదివారం రాత్రి ఏడున్నర దాటిన తర్వాత జీవీకే మాల్ వద్ద బస్సు దిగి స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్తున్నాడు. దేవరకొండ బస్తీకి వెళ్లే దారిలో స్కూటీ మీద వచ్చిన ముగ్గురు వ్యక్తులు రమేశ్ చేతిలోని ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. ఈ మేరకు బాధితులు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా..

ముషీరాబాద్, నవంబర్ 18: రాంనగర్ డివిజన్ బాకారం వెస్లీ చర్చి ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జలమండలి అధికారులతో కలిసి వెస్లీ చర్చి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, స్థానికులు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మురుగు నిత్యం రోడ్డంతా పరుచుకొని పారుతుందని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే నూతన పైపులైన్ వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదిక నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముదిగొండ మురళి, నవీన్, అరుణ్, వెంకటేశ్, సీఎస్ఐ వెస్లి చర్చి కమిటీ సభ్యులు బీజీ థామ్సన్, కె.జయారావు, సునీల్, ఎస్‌కే సైమన్, కరుణా సందం, మైకెల్ ప్రస న్న, విజయ్‌కుమార్, కె.జోసఫ్ పాల్గొన్నారు.

అద్యాయే ఫ్యాషన్ లేబుల్ స్టోర్ ప్రారంభం

బంజారాహిల్స్ రోడ్ నం. 10లో నూతనంగా ఏర్పాటు చేసిన అద్యాయే ఫ్యాషన్ లేబుల్ స్టోర్‌లో సరికొత్త ఫ్యాషన్ కలెక్షన్లను, చేనేత, హస్త కళా ఉత్పత్తులను టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ, సినీ నటి సోనియా ఆకులతో కలిసి ప్రారంభించారు. సరికొత్త ఫ్యాషన్‌కు పాత తరం చేనేత, హస్త కళల నైపుణ్యాలను మిళితం చేస్తూ ఉత్ప త్తులను రూపొందిస్తుంటే మంచి ఆదరణ లభించడం ఖాయమని హీరో నిఖిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు చంద్రేశ్, రితేశ్, మిస్ టీన్ ఇండియా బిపాసా, రాష్ట్రీయ్ గౌరవ్ అవార్డ్స్ వ్యవస్థాపకురాలు సాత్వికా గుప్తా , సిటీ ఫేజ్-3, తదితరులు పాల్గొన్నారు .

– బంజారాహిల్స్,నవంబర్ 16

సీపీ బ్రౌన్‌కు ఘన నివాళి

ముషీరాబాద్, నవబర్ 18: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా సోమవారం ఆంధ్ర భాషోద్ధారకుడు సీపీ బ్రౌన్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభాష ఆంగ్లం అయినప్పటికీ బ్రిటిష్ అధికారిగా తెలుగు నేలపై విధులు నిర్వహిస్తున్న సందర్భంగా బ్రౌన్ తెలుగు భాషపై ఆసక్తిని పెంచుకున్నారని అన్నారు. దీంతో భాషా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుదిబండ వెంకటరెడ్డి, శ్రీమణి, టి.చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.